ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.10.2024 మధ్యాహ్నం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

2. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు.

3. ఈరోజు హైదరాబాద్ సచివాలయం వద్ద వివిధ బెటాలియన్లకు చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబసభ్యుల నిరసనలు జరిగాయి.

4. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావుపై ఇకపై ఎటువంటి పరువు నష్టం వ్యాఖ్యలు చేయరాదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ఆదేశించింది.

సీఎం

తెలంగాణ  రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వైద్య, విద్య, ఉపాధి రంగాలపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో నిర్వహించిన ఏబీపీ దక్షిణ రైసింగ్ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. 22లక్షల మంది రైతులకు రుణమాఫీ కోసం 18 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. 10 నెలల వ్యవధిలో నిరుద్యోగ యువతకు 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి పట్టణీకరణ ఒక్కటే పరిష్కారం అని అన్నారు. ఇందుకు అనుగుణంగానే మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు, రీజనల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ, ప్రాజెక్టులు చేపట్టామన్నారు. పెట్టుబడి అవకాశాలను, పారిశ్రామిక విప్లవాత్మకతను ప్రోత్సహించడానికి సౌత్ కొరియా, అమెరికా, దావోస్ లో అధికారిక పర్యటనలు చేపట్టామన్నారు. హైదరాబాద్ లంగర్ హౌస్ వద్ద 200 ఎకరాల్లో బాపూ ఘాట్ ను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. దక్షిణ రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం వివక్ష చూపిస్తుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

PN

గవర్నర్:

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని అన్నారు. ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు , కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో గవర్నర్ పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను గవర్నర్ సందర్శించారు. జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అధికారులు , ఎంపిక చేయబడిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు . స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని , ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు , గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక

సాధికారత వస్తుందని అన్నారు.     2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు.

PTC

GOV  BCM TOUR

అంతకముందు  గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా          భద్రాచలం లోని    శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.          ప్రధాన ఆలయంలో మూలవర్లకు గవర్నర్   ప్రత్యేక పూజలు నిర్వహించారు.  ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి, లక్ష్మి తాయారు అమ్మవార్లకు కూడా పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు.

PTC  BKTDM

PROTEST:

జిల్లాలకే పరిమితం అయిన పోలీస్ బెటాలియన్ కుటుంబ సభ్యుల నిరసనలు ఇప్పుడు హైదరాబాద్ చేరుకున్నాయి. పోలీసులను ఒకే చోటే నియమించాలనే విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇవాళ          బెటాలియన్లలో పనిచేసే పోలీసు కానిస్టేబుళ్ల భార్యలు సచివాలయ ముట్టడికి ప్రయత్నించారు. తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.    ప్రత్యేక పోలీసులకు గతంలో 4 సెలవులతో 15 రోజుల డ్యూటీ విధానం ఉండగా.. కాంగ్రెస్

ప్రభుత్వంలో 4 రోజుల విశ్రాంతితో 26 రోజుల విధానం అమలవుతోందని వారు విమర్శించారు. నల్గొండ, డిచ్ పల్లి, మమ్మనూర్, జోగులాంబ గద్వాల్ తదితర చోట్ల నుంచి పిల్లలతో వచ్చిన మహిళలు నిరసన తెలుపుతున్నారు.  ఈరోజు సచివాలయం వద్ద కాసేపు ఉద్రిక్తత నెలకొంది.  మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన నేపథ్యంలో గతంలో ఇచ్చిన పోలీసు విధుల నియమాలకు సంబంధించిన ఆదేశాలను నిలిపివేసింది.

PTC

NAREDCO:

స్థిరాస్తి వ్యాపారానికి తమ ప్రభుత్వం గట్టి మద్దతిస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామి ఇచ్చారు. ఈ రంగం రాష్ట్ర పురోగతిలో భాగమని అన్నారు. మాదాపూర్ లో ఈరోజు మూడు రోజుల పాటు జరిగే 14వ జాతీయ రియల్ ఎస్టేట్ అభివృద్ధి మండలికి చెందిన తెలంగాణ  ప్రాపర్టీ షోను ప్రారంభించి మాట్లాడుతూ మంత్రి.. హైదరాబాద్ అభివృద్ధి స్థిరాస్తి వ్యాపారం కీలక పాత్ర పోషించిందని అన్నారు. గతంలో ఇచ్చిన అనుమతులు, ఆమోదించిన నిరంభ్యంతర ఎల్ ఓ సీ పత్రాలు ఇకపై కూడా చెల్లుబాటు అవుతాయని అన్నారు. గుర్తింపు పొందిన రియల్ ఎస్టేట్ సంఘాల నుంచి తీసుకున్న ప్రతినిధులతో 10

మంది సభ్యుల సారథ్య కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

DSEK

SANGAREDDY:

సంగారెడ్డిలోని మెడిస్టార్ హాస్పిటల్ తమ 3వ వార్షికోత్సవం సందర్భంగా తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ఓపి సేవలకు గాను 10 రూపాయల ఫీజును మాత్రమే తీసుకోవాలని రూపొందించిన గోడ పత్రిక ను రాష్ట్ర వైద్య , ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... సామాన్యుడికి వైద్యం భారం కాకుండా ప్రైవేటు , చారిటీ ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని నామమాత్రపు ఫీజులతో అందించేందుకు ప్రైవేటు యాజమాన్యాలు ముందుకు రావాలని కోరారు.

PTC

DEFEMATION:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావుపై ఇకపై ఎటువంటి పరువు తక్కువ వ్యాఖ్యలు చేయవద్దని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ఆదేశించారు. కేటీరామారావు వేసిన పరువు నష్టం దావా పిటిషన్ పై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో ఈరోజు విచారణ సందర్భంగా ధర్మాసనం... భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని కొండా సురేఖను హెచ్చరించిందని తారకరామారావు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. తారకరామారావు నిన్న కోర్టుకు హాజరై సురేఖ వ్యాఖ్యలను తన వ్యక్తిగత పరువుకు భంగం కలిగించాయని చెప్పారు. దీంతో న్యాయస్థానం సురేఖ చేసిన వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, వెబ్ సైట్లలో, ఇతర సామాజిక వేదికలలో తక్షణమే తొలగించాలని ఆదేశించింది. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన ఆర్టికల్స్, వీడియోలను తొలిగించాలని యూట్యూబ్, ఫేస్ బుక్, గూగుల్ సంస్థలతో పాటు మీడియా ఛానెళ్లకు కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సురేఖ కామెంట్లు సమాజంపై తీవ్ర ప్రభావం చూపాయని కోర్టు పేర్కొంది.  కాగా, పరువునష్టం దావా కేసులో ఓ మంత్రి స్థాయిలో ఉన్నవారిపై కోర్టు ఇటువంటి ఆదేశాలు జారీ చేయడం ఇదే తొలిసారి అని బీఆర్ఎస్ పార్టీ  ఆ ప్రకటనలో తెలిపింది.

DESK

**ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు:**

రైతులకు రైతు రుణమాఫీ... రైతు భరోసా , వడ్లకు 500ల రూపాయల బోనస్ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు , వరదలకు పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన భాధిత రైతులకు ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పంట పరిహారం అందించ లేదని.. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎకరానికి 30 వేల రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

PTC

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బీర్యానాయక్ తండా లో బాల్యవివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. తండాకు చెందిన 17ఏళ్ల బాలికకు వివాహం జరిపేందుకు ఏర్పాట్లు చేస్తుండగా చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందడంతో.. బాలల పరిరక్షణ సమితి అధికారులు , పోలీసుల సహకారంతో దాడి

నిర్వహించి అడ్డుకున్నారు.    బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులకు బాలల పరిరక్షణ  సమితి చైర్పర్సన్ బండారు జయశ్రీ   కౌన్సిలింగ్ ఇచ్చారు.   18 ఏళ్లు నిండే వరకు వివాహం జరపబోమని తల్లిదండ్రులతో లేఖ రాయించుకున్నారు. ఈ విషయంపై యాదాద్రి భువనగిరి జిల్లా  డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర స్పందిస్తూ బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లు తెలిస్తే 100కి గాని, 1098కి గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పీటీసి యాదాద్రి భువనగిరి

BOAT:

నాగర్ కర్నూల్ జిల్లాలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు నడిచే క్రూయిజ్ రేపటి నుంచి సందర్శకులకు అందుబాటులోకి వస్తుంది. నల్లమల అటవీ ప్రాంతంలోని సుందరమైన పర్వత ప్రాంతాలను ఆస్వాదించే ఈ నది విహారయాత్రకు ఏసీతో కూడిన డబుల్ డెక్కర్ పడవ సోమశిలలో అందుబాటులో ఉంది. ఈ పడవలో 120 మంది ప్రయాణించవచ్చు. శ్రీశైలానికి 7 గంటల్లోగా చేరుకోవచ్చు. టికెట్ ధర పెద్దలకు 2వేల రూపాయలు, పిల్లలకు 1600 రూపాయలు చెల్లించాలి.

DESK

KISHAN REDDY:

రాష్ట్ర ప్రభుత్వం కనుక పేదలకు నష్టం కలగకుండా మూసీ పునరుజ్జీవ పథకం చేపడితే.. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కరసేవ చేస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు నిర్వాసితులకు మద్దతుగా హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నా ముగింపు సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేదల హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళలు, రైతులు, యువతకిచ్చిన హామీలను నెరవేర్చట్లేదని విమర్శించారు. మూసీ పునరుజ్జీవ పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేసే పనులకు భారతీయ జనతా పార్టీ అడ్డుతగులుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి విమర్శిస్తూ.. గతంలో ఆ పార్టీ పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.

DESK

**CM:** Chief Minister Revanth Reddy said his aim is to make Telangana a one trillion dollar economy. He said his government will focus on health, education and employment sectors. Chief Minister was speaking at the ABP Southern Rising Summit held in Hyderabad today. The Chief Minister claimed that the Congress government had waived off crop loans of 22 lakh farmers spending about 18,000 crore rupees. He also claimed that 50,000 government jobs were offered to unemployed youth within 10 months. The Chief Minister stated that urbanization was the only solution for spurring economic growth and added that it was for this purpose that the Musi Riverfront development project, Regional Ring Road, Future City and other projects were taken up. He said to get investments and promote industrial revolution, official tours were held to South Korea, United States and Davos. He announced that the State government proposed to further develop Bapu Ghat at Langar Houz in 200 acres. Revanth Reddy slammed the Union government for its discrimination towards the southern States. PN 14

**DEFAMATION;** The Hyderabad City Civil Court today issued a stern warning to Minister Konda Surekha in the defamation case filed by BRS working president KT Rama Rao following her derogatory remarks against him.The court found the Minister’s remarks highly objectionable and issued orders, prohibiting her from making any further defamatory statements against Rama Rao. According to a statement issued by the BRS, the court ordered for removal of Surekha’s remarks from media, social media platforms, websites and other digital platforms immediately. Orders have been issued to YouTube, Facebook and Google to delete videos containing these comments, while media outlets that broadcast or published these remarks were directed to remove all related content from social media.The court observed that Surekha’s comments could have a harmful impact on society,

and directed that all articles and videos linked to her remarks should not be available in the public domain.This is probably the first time that a court expressed such strong disapproval in a defamation case involving someone at the ministerial level, the BRS said. PTC/HYD 15



**ADILABAD:** A cycle rally was taken out to mark on the ongoing police martyrs commemoration week in Adilabad today. District Superintendent of Police Gaush Alam flagged off the rally. Around 200 cyclists winded participated in the rally. Trainee IAS officers, policemen, youngsters and students were among the participants. The Superintendent of Police said the sacrifices of policemen were unforgettable. The department would conduct similar events to commemorate sacrifices of the police, who laid down lives in the line of duty. He recalled that 214 policemen lost lives in the country. He recounted that Ade Praveen sacrificed his life while discharging duties in 2023.PTC/ADB 9

**PROTEST:** The protests by family members of police personnel of different battalions, which was hitherto limited to districts, has now reached Hyderabad as similar protests were staged at Secretariat in Hyderabad today. Despite police obstructing the family members of the police personnel, many rushed towards the Secretariat to lay siege and staged protests. The protesters demanded State government to post the police personnel at one place. The protesters alleged special police constables previously had a 15-day duty circle with four days off, but under the congress government they were forced to work for 26 days with only four days of rest. Since the last few days, women carrying their children have been staging protests at Nalgonda, Dichpally, Mamanoor, Jogulamba Gadwal and other

places.Holding placards and banners, women have been staging protests and charging that their husbands were being made to work as bonded labour and were forced to stay away from their families for many days. PTC/HYD 13

**KTR-TARIFF:** Opposing proposed hike in electricity tariff and other charges, BRS working president KT Rama Rao appealed to State Electricity Regulatory Commission (ERC) to reject nine contentious proposals from power distribution companies (Discoms) which could impose an undue burden of 18,000 crore rupees on the public. He insisted that discoms' proposals did not reflect State's realities. He warned of severe consequences for industrial and agricultural sectors. Participating in public hearing held by the ERC at Co-operative Electric Supply Society (CESS)- Rajanna Sircilla district today, Rama Rao termed the proposals as unreasonable. He stressed that electricity should not be treated as a mere commodity but as a key driver of the State's economic growth and social welfare. PTC/RJS 10



**KISHAN REDDY:** Union Coal Mines Minister G Kishan Reddy today said the BJP cadre will do Kar Seva if State Government takes up Musi River rejuvenation without affecting poor. He was addressing on the conclusion of the Maha Dharna held at the Indira Park Dharna Chowk in Hyderabad in support of Musi beautification project displaced persons. He assured the poor that the BJP will stand by them to protect their rights. He said Congress government in the State has not fulfilled the assurances given to women, farmers and the youth before elections. He further said the BJP will obstruct all efforts being made by the State in the name of Musi Rejuvenation project. He also criticised previous BRS government and alleged that it also had assured poor of providing many facilities but did not implement. He further assured the poor that the BJP will collect the details of the affected people and strengthen the public movement against the Musi

River rejuvenation project. Minister of State for Home Bandi Sanjay, MPs and MLAs and senior leaders of the Party attended the Maha Dharna. MSL 14

**NAREDCO:** State Civil Supplies Minister Uttam Kumar Reddy assured the real estate sector of his government's unwavering support, reiterating that they are "partners in progress." Inaugurating the 14th National Real Estate Development Council (NAREDCO) Telangana Property Show, a three-day event held at the Hitex Exhibition Centre, Madhapur today, the minister highlighted the critical role the real estate sector has played in Hyderabad's growth. He assured the sector that all previously granted approvals, permissions, and No-Objection Certificates (NOCs) would be upheld. He proposed formation of a 10-member steering committee comprising representatives from recognized real estate associations. He pledged continuous government support to ensure Hyderabad's real estate sector thrives, promising an "interactive, friendly, and 24/7 available government" that will work alongside businesses to elevate Hyderabad to global standards. PN12

**GOVERNOR:** Governor Jishnudev Varma visited the Srisitaramachandra Swamy Temple in Bhadrachalam, where he performed special pooja at the temple's main sanctum, including a visit to the Dhruvamurthys. He also offered prayers at the Anjaneyaswamy and Lakshmi Thayaru Ammavari shrines within the temple complex. Following the rituals, the priests bestowed Vedic blessings upon him.PTC/BKG 6



**BOAT:** The cruise from Somashila to Srisailam in Nagarkurnool district running between the Nallamala foresrt area and scenic hills will be available from tomorrow. A double-decker, air-conditioned boat with a 120-passenger capacity has been stationed at Somashila in Kollapur mandal. The journey spanning 120 km from Somashila to Srisailam, will take approximately 7 hours. The ticket prices are 2,000 rupees for adults and 1,600 rupees for children.PTC/NGK 6

**KTR:** BRS working president KT Rama Rao ridiculed Minister Ponguleti Srinivas Reddy's claims on dropping "explosive bombs and arrests of some top BRS

leaders”, terming them empty threats to divert public attention from the Congress government’s failures. He dared the Congress to file cases and arrest him, if he had done anything wrong. Speaking to mediapersons after public hearing on power tariff hike in Rajanna Sircilla today, Rama Rao pointed out that in last 10 months, the Congress had not only failed to implement its electoral promises, but also failed to prove its charges against BRS, its former Chief Minister Chandrashekhar Rao and other party leaders. The BRS working president said in lighter vein that Minister Srinivas Reddy might want to speak about the recent raids of Enforcement Directorate on his properties and how he escaped from the arrests by pleading with the BJP leaders and businessmen Gautam Adani. PTC/RJS12

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy aims to make Telangana a one trillion dollar economy.
2. Protests by family members of police personnel of different battalions held at Secretariat in Hyderabad today.
3. Hyderabad City Civil Court directs State Minister Konda Surekha not to make further defamatory statements about Bharat Rashtra Samithi working president K.T. Rama Rao.
4. Union Coal Mines Minister and State BJP president Kishan Reddy says BJP cadre to take up Kar Seva if State Government takes up Musi River rejuvenation without affecting poor.

**ORDER** – CM – PROTEST – DEFAMATION – NAREDCO – GOVERNOR -

**BREAK** –ADILABAD – KTR TARIFF – KISHAN REDDY — BOAT – KTR

OTHER ITEMS IF ANY…..

**REV. DEFAMATION:** Hyderabad City Civil Court directed State Minister Konda Surekha not to make further defamatory statements about Bharat Rashtra Samithi (BRS) working president K.T. Rama Rao, according to a press release issued by KTR's office today. After Surekha's remarks created a furore, KTR filed a criminal defamation case against the Forest and Environment Minister . On Wednesday (October 23, 2024), Rao told the Special Judicial Magistrate of First Class that Ms. Surekha's remarks have damaged his personal reputation. According to a statement issued by the BRS, the court ordered for removal of Surekha's remarks from media, social media platforms, websites and other digital platforms immediately. Orders have been issued to YouTube, Facebook and Google to delete videos containing these comments, while media outlets that broadcast or published these remarks were directed to remove all related content from social media.The court observed that Surekha's comments could have a harmful impact on society, and directed that all articles and videos linked to her remarks should not be available in the public domain.This is probably the first time that a court expressed such strong disapproval in a defamation case involving someone at the ministerial level, the BRS said.
PTC/HYD 15